17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
అమరావతి
గురువారం 14 డిసెంబర్ 2023
పేజీలు 8

## ఊహించని విధంగా
# తూర్పులో అభివృద్ధి

**వైసీపీ హయాంలో రాష్ట్రం అంతా సమ అభివృద్ధి**

**వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్**



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష టీడీపీ, దాని తోక పార్టీలు కలలో కూడా ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ తెలిపారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 15,22 డివిజన్లలో 1కోటి 2

## తాడికొండా..
# ఊపిరి పీల్చుకో...!

**తాడికొండ వైసీపీ శ్రేణులకు అండగా సుచరితమ్మ రాక**



- మంచి మనసున్న నాయకురాలిగా అన్ని వర్గాల్లోనూ సుచరితకు గుర్తింపు
- కుల మతాలకు అతీతంగా ప్రజలకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం
- టీడీపీకి అండగా నిలిచే కమ్మ సామాజిక వర్గంలోను ఆమెకు ఆదరణ
- సుచరిత చుట్టూ ఎల్లప్పుడూ కాపు కాసే బలమైన కాపు వర్గం నాయకులు
- అక్కా.. అంటూ ఆప్యాయంగా ఆదరించే ఎస్సీ మాదిగ సామాజిక వర్గం ఆమె సొంతం
- ఇంటి ఇలవేల్పులా గుండెల్లో పదిలం చేసుకున్న ఎస్సీ మాల వర్గం ఆవిడ బలం
- తనను నమ్ముకున్న ముస్లిం నాయకుడిని వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను చేసిన ఏకైక లీడర్
- పార్టీనే నమ్ముకొని కష్టించే నాయకులకు, కార్యకర్తలకు అగ్రతాంబూలం
- నీతివంతమైన, స్వచ్ఛమైన రాజకీయాలకు సుచరిత కేరాఫ్ అడ్రస్

మృదుస్వభావిగా, సౌమ్యురాలిగా, మంచి మనసున్న నేతగా అన్ని వర్గాల్లోను అభిమానం... మహిళా పక్ష పాతిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మంచి గుర్తింపు... దళిత జాతి ఆత్మగౌరవం ప్రతిబింబించే హుందాతనం.. ఎస్సీ మాల, మాదిగ ఒక్కటై హక్కులు సాధించాలనే ఆలోచన ధోరణి... దళిత జాతి ఐక్యత, అనురాగానికి నిలువెత్తు నిదర్శనం... ఇచ్చిన మాటకు కట్టుబడి వుండే నీతివంతమైన నాయకత్వం... విధేయతకు ఆలంబనగా నిలిచే స్వచ్ఛమైన రాజకీయం... ఇత్యాది సద్గుణాలను ఇనుమడింప చేసుకున్న మేకతోటి సుచరితను తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్‌గా వైఎస్సార్సీపీ ప్రకటించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆమె బరిలో దిగనున్నారు. ఇప్పటి వరకు తాడికొండలో నెలకొన్న గందరగోళ పరిస్థితులకు ఆమె రాక వైసీపీ శ్రేణులకు భారీ ఊరటనిచ్చే అంశం. సుచరిత సొంత మండలం ఫిరంగిపురం ఈ నియోజకవర్గంలోనే వుండటం ఆమెకు మరో ప్లస్ పాయింట్. టీడీపీకి అండగా నిలిచే కమ్మ సామాజిక వర్గంలో ఆమెకు మంచి ఆదరణ వుండటంతో తాడికొండలో సుచరిత గెలుపు నల్లేరుపై నడకే అని విశ్లేషకులు భావిస్తున్నారు.

వివరాలు 2లో...




## ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో..



దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం 2

జిల్లా ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్

కొత్త హెచ్ 1 బి వీసా పునరుద్ధరణ విధానంపై

## ఆందోళన లేకుండా చూడాలి

గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్

వివరాలు 2లో



**జనవరి 5న తుది ఓటర్ల జాబితా** 2

# తాడికొండా... ఊపిరి పీల్చుకో...!



గుంటూరు మేజర్ న్యూస్ : వైఎస్ కుటుంబానికి విధేయురాలిగా గుర్తింపు వున్న మాజీ హెూం మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరితను తాడికొండ ఇంచార్జిగా వైసీపీ అధిష్టానం నియమించింది. సుదీర్ఘ కాలం ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా సేవలందించిన సుచరిత అక్కడి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. టీడీపీకి కంచుకోటగా భావించే ప్రత్తిపాడులో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా సుచరిత విజయం సాధించడం విశేషం. టీడీపీకి అండగా నిలిచే కమ్మ సామాజిక వర్గంలోనూ సుచరిత పట్ల సానుకూల దృక్పథం వుండటం తోనే ఆమె సుదీర్ఘ కాలం ప్రతిపాడులో రాజకీయ నాయకురాలిగా నిలద్రొక్కుకోవడానికి దోహదపడిందని చెప్పక తప్పదు. కేవలం ఎన్నికల్లో మాత్రమే పార్టీల పరంగా పోటీల్లో నిలిచినా.. ఎన్నికలు అయ్యాక పార్టీలకు అతీతంగా సుచరిత సేవలు అందించారు. సౌమ్యురాలు, మృదుస్వభావి అయిన సుచరితను గెలిపించుకోవడం ద్వారా తాడికొండ నియోజకవర్గంలో మునుపెన్నడూ ఎరుగని సుపరిపాలనకు ఆస్కారం ఏర్పడుతుంది.

**మనసున్న నాయకురాలు**

కుళ్లు,కుతంత్రాలతో నిండిన రాజకీయాలకు భిన్నంగా సుచరిత వ్యవహార శైలి వుంటుంది. దూషణలకు, అసందర్భ ప్రేలాపనలకు ఆమడ దూరంలో వుంటారు.ప్రజలకు సేవే పరమావధిగా స్వచ్ఛమైన రాజకీయం చేస్తారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వారి బాగోగుల కోసం శాయశక్తులా కృషి చేస్తారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సౌమ్యురాలిగా తనదైన ముద్ర వేశారు. ప్రత్తిపాడులో అవినీతికి తావు లేని నీతివంతమైన పాలన అందించారు. బడుగు బలహీన వర్గాలకు తనవంతు చేయూత నందించి ఆయా సామాజిక వర్గాల్లో మా మంచి సుచరితమ్మ అంటూ కొనియడ బడ్డారు. కాపు సామాజిక వర్గంలో కంచుకోటలాంటి బలమైన వర్గాన్ని నాయకులుగా తీర్చిదిద్దారు. తన నాయకత్వంలో ముస్లిం మైనారిటీలకు పెద్ద పీట వేశారు. తనను నమ్ముకున్న అనేక మంది ముస్లింలను నియోజకవర్గంలో నాయకులను చేశారు. సామాన్యులను అసమాన్యులుగా తయారు చేసి పదవులు కట్టబెట్టారు. తనకు అండగా నిలిచిన ముస్లిం నాయకుడిని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి కల్పించారు.

**దళితులకు సముచిత స్థానం**

సుచరిత అన్ని వర్గాల పట్ల సమ దృష్టితోనే వ్యవహరిస్తారు. ఆయా వర్గాల ఆర్థిక, రాజకీయ సాధికారతకు గత రెండు దశాబ్దాలుగా ఆమె చేసిన కృషియే ఇందుకు నిదర్శనం. ఎస్సి మాల, మాదిగ వర్గాలను రెండు కళ్ళలా భావించి సమాన అవకాశాలు కల్పించారు. అక్కా అంటూ తమ తోబుట్టువులాగా ఆప్యాయంగా ఎస్సి మాల, మాదిగ వర్గాలు ఆమెకు అగ్రతాంబూలం ఇచ్చి ఇంటి ఇలావేల్పులా కొనియాడుతారు. మాటలో స్పష్టత, నడతలో హుందాతనం, మాట ఇస్తే నిలబెట్టుకునే నైజం ఆమె సొంతం. దళిత సామాజిక వర్గాలు ఐకమత్యంతో ముందుకు నడిచి సుచరితను గెలిపించుకోవడం ద్వారా తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వాళ్లు అవుతారు.

**తాడికొండ వైసీపీలో నూతనుత్తేజం**

తాడికొండ నియోజకవర్గ వైసీపీలో డొక్కా మాణిక్య వరప్రసాద్, కత్తెర సురేష్, హేని క్రిష్టినా వంటి బలమైన నాయకులు వున్నారు. 2019 ఎన్నికల్లో హేని క్రిష్టినాను కాదని ఉండవల్లి శ్రీదేవికి వైఎస్సార్సీపీ అవకాశం ఇచ్చింది. తాడికొండ వైసీపీ శ్రేణులు రేయింబవళ్లు కష్టపడి శ్రీదేవిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. కాగా, శ్రీదేవి పై పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు రావడం, పార్టీ క్యాడర్ ను విస్మరించడం వంటి చర్యలతో తాడికొండలో వైసీపీ కుదుపుకు గురైంది. నష్ట నివారణకు వైసిపి అధిష్టానం తీసుకున్న చర్యలు పార్టీ క్యాడర్ లో అంతగా ప్రభావం చూపలేకపోయాయి. కాగా, మచ్చలేని మనసున్న నాయకురాలు మేకతోటి సుచరితను తాడికొండ ఇంచార్జిగా ప్రకటించడంతో వైసీపీ శ్రేణుల్లో నూతనుత్తేజం వచ్చింది. సుచరితమ్మను భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి అసెంబ్లీకి పంపాలనే ఉత్సాహంలో వున్నారు.



## ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో..

### దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం

### జిల్లా ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్

**ఎన్టీఆర్ జిల్లా, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** ఒకే కుటుంబానికి చెందిన ఓట్లను ఒకే పోలింగ్ బూత్ లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, సంక్షిప్త ఓటర్ల జాబితాకు సంబంధించి నమోదవుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని జిల్లా ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం నిర్వహించే సమావేశంలో భాగంగా బుధవారం జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ ఆయన కార్యాలయంలో ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా ఓటర్ల జాబితాపై జరుగుతున్న వివిధ కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓట్లను ఒకే పోలింగ్ బూత్ లో నమోదు చేసేలా ఇప్పటికే బూత్ స్థాయి అధికారులను ఆదేశించామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటినుండి ఇప్పటివరకు నమోదవుతున్నఫామ్ 6,7,8 దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతను ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని 2024 జనవరి 1 నాటికీ 18 సంవత్సరాలు నిండుతున్న వారిని ఓటర్లుగా నమోదుచేస్తున్నామన్నారు. అక్టోబర్ 27వ తేదీన ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన 12,728 ఓటర్లు నమోదుకాగా జిల్లా యంత్రాంగం యువ ఓటర్ల నమోదుపై తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తూ నేటివరకు 22,838 మంది ఓటర్లగా నమోదయ్యారని 2024 అంచనాతో యువ ఓటర్ల జనాభా ఆధారంగా వ్యత్యాసాన్ని పూరించేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఫామ్ 6కు సంబంధించి జిల్లాలోని ఏడు నియోజ కవర్గాలలో నేటివరకు 1,34,405 దరఖాస్తులు రాగ వాటిలో 1,09,930 పరిష్కరించామని ఇంకను మిగిలి ఉన్న 24,475 దరఖాస్తుల పరిష్కారానికి, ఫామ్ 7కు సంబంధించి 1,20,244 దరఖాస్తులు రాగ వాటిలో 1,03,268 పరిష్కరించామని ఇంకను మిగిలి ఉన్న 16,976 దరఖాస్తుల పరిష్కారానికి, ఫామ్ 8కు సంబంధించి 2,20,555 దరఖాస్తులు రాగ వాటిలో 2,05,057 పరిష్కరించామని ఇంకను మిగిలి ఉన్న 15,468 దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారం వారిగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రగ˘తి చూపుతున్నామన్నారు. నమోదవుతున్న అన్ని దరఖాస్తులను బిఎల్ఓ లు, ఏ ఈఆర్వో లు, ఈఆర్వోలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి విచారణ చేస్తున్నారన్నారు. ఈ నెల 26వ తేదీ నాటికీ అన్ని దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించి జనవరి 1 నాటికీ దోష రహిత ఓటర్ల జాబితాను ఎన్ని కల కమిషన్‌కు అందజేయనున్నామని, జనవరి 5, 2024వ తేదీన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటించనున్నదని జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, ఎఎపి పార్టీ ప్రతినిధి కె. పరమేశ్వరావు, బిజెపి పార్టీ ప్రతినిధి పివి. శ్రీహరి, సిపియం(ఎం) పార్టీ ప్రతినిధి డీవి కృష్ణ, వైఎస్సార్ సీపీ ప్రతినిధి వై. ఆంజనేయరెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి ఎల్. శివరామప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

### కొత్త హెచ్ 1 బి వీసా పునరుద్ధరణ విధానంపై

## ఆందోళన లేకుండా చూడాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ పార్లమెంట్ లో 377 నిబంధన కింద నూతన హెచ్ 1 బి వీసా విషయాలు బుధవారం కేంద్రం దృష్టి కి తీసుకు వెళ్లారు. హెచ్ 1 బి వీసా-హోల్డర్‌లు పునరుద్ధరణ/స్టాంపింగ్ కోసం భారతదేశానికి వెళ్లనవసరం లేదని యు.ఎస్ అడ్మినిస్ట్రేషన్ జనవరిలో ప్రకటించింది. అప్పుడు, హెచ్ 1 బి వీసా కింద పనిచేస్తున్న ప్రతి భారతీయుడు, యు ఎస్.లో వారిపై ఆధారపడినవారు సంతోషంగా ఉన్నారు కానీ, ఇప్పుడు, యు ఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ హెచ్ 1 బి వీసాలను పునరుద్ధరించడం ప్రారంభించింది., హెచ్ 1 బి నిపుణులపై ఆధారపడినవారు ఈ జాబితాలో చేయబడరని స్టాంపింగ్ కోసం వారి స్వంత దేశానికి తిరిగి వెళ్లాలని షరతు పెట్టింది! దీని అర్థం, హెచ్ 1 బి ఉద్యోగులు తమ వీసాలను యు.ఎస్ నుండి వెళ్లకుండానే పునరుద్ధరించుకోవచ్చు నీ వారిపై నిజంగా ఆధారపడినవారిలో భయాందోళనలను సృష్టిస్తోంది ఈ సమస్య జీవితభాగస్వాములు, పిల్లలపై కలిగి ఉంటుంది. ఇది మాత్రమే కాదు, ఈ పునరుద్ధరణ కార్యక్రమంలో హెచ్-4 డిపెండెంట్లను చేర్చాలని పలు వ్యాపార సంస్థలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని, హెచ్ 1 బి, హెచ్-4 వీసా హోల్డర్‌లపై ఆధారపడిన వారిపై యు.ఎస్ అడ్మినిస్ట్రేషన్ వారి డిపెండెంట్‌ల వీసాలను పునరుద్ధరించే నిర్ణయాన్ని తీసుకునే వరకు యు ఎస్ లో ఉండేందుకు అనుమతించబడేలా చూడాలని భారత ప్రభుత్వ తోపాటు విదేశాంగమంత్రిని కూడా ఎంపీ గల్లా జయదేవ్ పార్లమెంటులో కోరారు.

## జనవరి 5న తుది ఓటర్ల జాబితా వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 లో భాగంగా డిసెంబరు 9వ తేదీ వరకు అందిన అన్ని క్లైయిమ్ లను క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి పరిష్కరించి 2024 జనవరి 5వ తేదీన ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో అప్డేట్ చేయటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2024 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా తరువాత వచ్చిన అన్ని రకాల క్లైయిమ్ లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిసెంబరు 9 వరకు వచ్చిన అన్ని క్లైయిమ్ లు పరిష్కరించి 2024 జనవరి 5 వ తేదీ తుది జాబితాలో అప్డేట్ అవుతాయని, తదుపరి అందిన క్లైయిమ్ లను 2024 జనవరి 5 వ తేదీ తరువాత పరిష్కరించి ఓటర్ల జాబితాలో అప్టేట్ చేయటం జరుగుతుందన్నారు. దీనిపై రాజకీయపార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలు ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈవీఎంలపై అవగాహన కోసం ప్రతి నియోజకవర్గంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఫిర్యాదులను క్లైయిమ్ ల రూపంలో స్వీకరించటం జరుగుతుందని, ఒకే వ్యక్తి ఐదు కంటే ఎక్కువగా నమోదు చేసిన క్లైయిమ్ లను పూర్తి స్థాయిలో విచారించటం జరుగుతుందని, ఉదేశ్యపూర్వకంగా అందించిన తప్పుడు క్లైయిమ్ లపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 డ్రాఫ్ట్ జాబితా తరువాత క్లైయిమ్ లను డిసెంబరు 24వ తేదీ నాటికి పరిష్కరించేలా క్షేత్రస్థాయిలోని బూత్ లెవల్ అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు, ప్రతి నియోజకవర్గంలో ఈవీఎంల పై అవగాహన కోసం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు ఈఆర్వోలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊహించని విధంగా తూర్పులో అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

10లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి అవినాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోట్ల రూపాయలు వెచ్చించి నియోజకవర్గంలో నూతన రోడ్లు, సైడ్ డ్రైనేజ్,మంచినీటి ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. అదే గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా నియోజకవర్గంలో ఓడిపోతే అసలు ఆ నియోజకవర్గంలో అభివృద్ధి గురుంచి పట్టించుకొనేవారు కాదని, కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అంతా సమ అభివృద్ధి జరుగుతుంది అని అందుకు నిదర్శనమే తూర్పు లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించినప్పుడు ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారానికి సచివాలయానికి 20 లక్షల రూపాయల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఒకపక్క ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేసుకొంటూ ముందుకు వెళుతుంటే ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు అనుకూల మీడియా, సోషల్ మీడియా అడ్డుపెట్టుకుని అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అని, స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నియోజకవర్గ అభివృద్ధి గురుంచి మాట్లాడకుండా రాష్ట్ర సమస్యలు అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కనీసం ఒక మంచినీటి పైపు లైను కూడా వేయించాలేక పోయారు అని, నియోజకవర్గంలోని ప్రజల కనీస అవసరాలు



కూడా తీర్చలేక పోయిన గద్దె రామ్మోహన్ కి రాష్ట్ర ప్రభుత్వం మీద మాట్లాడే అరహత లేదు అని అవియన్స్ అన్నారు. మీకు దమ్ముంటే మీ హయాంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలోకి వచ్చి చూపించ గలరా అని అవినాష్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయణ భాగ్యలక్ష్మి, 15వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, 22వ డివిజన్ కార్పొరేటర్ తాడిపత్రి కొండా రెడ్డి, అధ్యక్షులు వెంకటరెడ్డి, జోగారాజు, కాటూరు మోహన్ రావు, నాగిరెడ్డి, గల్లా వెంకటేశ్వర మాస్టర్, గోపాలరెడ్డి, పుష్ప, చెన్న రెడ్డి,రమణ రెడ్డి, ఎల్లమ్మ, ఫేజ్లొద్దీన్, సమీ, ఆషిఫ్, నాగలక్ష్మి, ప్రభాకర్, భుజంగరావు, రాచూరి సురేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ క్లిక్ 2 అచీవ్‌ని ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్



విజయవాడ, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ : భారతదేశం లోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్ డిఎఫ్ సి లైఫ్, కొత్త ప్రొడక్ట్ హెచ్ డిఎఫ్ సీ లైఫ్ క్లిక్ 2 అచీవ్‌ని ప్రారంభించింది, ఇది హామీ ప్రయోజనాలను అందించే పొదుపు జీవిత బీమా పథకం. తమ ప్రియమైనవారి భవిష్యత్తును కాపాడేందుకు, వారి ఆర్థిక లక్ష్యాలను అందుకోవడం కోసం ఈ ప్లాన్ రూపొందించబడింది. ఈ ప్లాన్ మరుసటి పాలసీ నెల ప్రారంభంలోనే హామీ గల తక్షణ ఆదాయాన్ని పొందగలరు. ఇది పూర్తిగా అనువైనది ముందస్తు ఆదాయం, దీర్ఘకాలిక ఆదాయం, ఏకమొత్తం లేదా క్రమానుగతంగా ఏకమొత్తం (మనీ బ్యాక్) వంటి ప్రయోజనాలను పొందేందుకు, మీరు మీ ప్లాన్ను అనుకూలంగా చేసుకోవచ్చు. మీరు కోరుకున్న విధంగా హామీ మొత్తాన్ని, అలాగే రైడర్ ప్రయోజనాలతో కావలసిన స్థాయి రక్షణను ఎంచుకోగలరు హెచ్‌డిఎఫ్సీ లైఫ్ క్లిక్ 2 అచీవ్‌కి గల కొన్ని ప్రత్యేక లక్షణాలు ఏమిటి? హామీ ఇవ్వబడే అదనపు సౌకర్యంతో, మీ కలలు అన్నింటినీ నెరవేర్చడం కోసం, మీ సొంత నగదు ఉపసంహరణలను రూపొందించగల సామర్థ్యం, పెరుగుతున్న ఆదాయం ప్రకారం చేసుకునే ఎంపికతో మీ ఆదాయంపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని తగ్గించవచ్చు. సేవింగ్స్ బ్యాంక్ ఖాతా 1.5% వడ్డీ రేటుతో మీ మనుగడ ప్రయోజనాలను పెంచుకోగల సౌలభ్యం ఆర్ పీ (రిటర్న్ ఆన్ ప్రీమియం), మీరు దానిని స్వీకరించాలను కుంటున్న సంవత్సరాన్ని ఎంచుకోగలరు ఈ కొత్త ప్లాన్ లాంచింగ్ సందర్భంగా హెచ్ డిఎఫ్సీ లైఫ్ ప్రొడక్ట్స్ & సెగ్మెంట్స్ హెడ్ అనీష్ ఖన్నా మాట్లాడుతూ, "ప్రతి విషయం ఒక కలతో మొదలవు తుంది. ఎంత పెద్ద కల అయినా దానిని సాకారం చేసుకోవడం కోసం, మీరు సురక్షితమైన అడుగుతో మొదలుపెట్టాలి. అదేవిధంగా, సాధారణ పొదుపు ఇంకా ప్రణాళికల ప్రకారం జీవిత లక్ష్యాలు నెరవేరుతాయి. మీరు ఇప్పుడు హెచ్‌డిఎఫ్సీ లైఫ్ క్లిక్ 2 అచీవ్ ప్రొడక్ట్తో మీ కలలను నెరవేర్చుకునే ప్రయాణంలో భాగంగా, మీ మొదటి అడుగును సురక్షితంగా వేయవచ్చు. ఇది హామీ గల రాబడులు అందించే సౌలభ్యంతో, మీ కలలను సాధించుకోవడానికి మీకు అపరిమిత కాంబినేషన్లను అందించే ప్లాన్ అని అన్నారు.

## మిక్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ లావణ్యకి డాక్టరేట్



కంచికచర్ల డిసెంబర్ 13 మేజర్ న్యూస్ : స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం.రూప లావణ్య గణిత శాస్త్రంలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. గణిత శాస్త్ర విభాగంలో నాచురల్ కన్వేక్షన్ ఫ్లో ఆఫ్ విస్కో ఎలాస్టిక్ ఫ్లూయిడ్స్ విత్ హీట్ ట్రాన్స్ఫర్ క్యారెక్టరిస్టిక్స్ అను అంశంపై ఎం. రూప లావణ్య చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ బుధవారం తెలిపారు. దీనివలన ఫుడ్ ప్రాసెసింగ్ లో ఆయిల్ స్టోరేజ్, కెమికల్ ప్రాసెసెస్, ఇండస్ట్రియల్ ఏరియాస్ లో చాలా ఉపయోగపడుతుందని డాక్టర్ ఎం.రూప లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రూప లావణ్యని మిక్ ఇంజనీరింగ్ కళాశాల సీఈవో డి. పాండు రంగారావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపల్ డాక్టర్ టి వంశీ కిరణ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## టాలీ ప్రైమ్ 4.0 విడుదల

విజయవాడ మేజర్ న్యూస్ : నిరంతరం పెరుగుతున్న ఎంఎస్ ఎంఈల అవసరాలను పరిష్కరిస్తూ, ప్రముఖ వ్యాపార నిర్వహణ సాఫ్ట్వేర్ ప్రదాత టాలీ సొల్యూష్యన్స్, టాలీ ప్రైమ్ 4.0ను విడుదల చేసింది. వ్యాపార యజమానులకు, తుది వినియోగదారులకు అసమానమైన అనుభవాన్ని అందించేందుకు, టాలీ విజన్‌కు అనుగుణంగా ఈ ఆవిష్కరణ ఉంది. రెండు మూడేళ్ల కస్టమర్ బేస్‌లో 50 శాతం వృద్ధిని, 40 శాతం సీఏజీఆర్‌ని సాధించడాన్ని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. సహజమైన, శక్తివంతమైన డ్యాష్ బోర్డులు, ఎంఎస్ ఎక్సెల్, వాట్సాప్ కోసం సౌకర్యవంతమైన డేటాను కొత్త టాలీ 4.0 అందిస్తుంది.

## సీతమ్మ కుటుంబానికి వికాస్ పరామర్శ



అవనిగడ్డ మేజర్ న్యూస్ : భోగాది సీతమ్మ కుటుంబాన్ని యువ నాయకులు ఎం.ఎల్.ఎ సింహాద్రి తనయుడు వికాస్‌బాబు పరామర్శించారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి నాయకులు భోగాది శ్రీనివాస్ తల్లి భోగాది సీతమ్మ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న వికాస్ బాబు బుధవారం వేకనూరు వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట గ్రామానికి చెందిన వైసిపి నేతలు మార్కెట్‌యార్డ్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు,జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ మండల యూత్ అధ్యక్షులు చింతలపూడి బాలభాస్కరరావు (బాలు),గరికిపాటి వెంకట కృష్ణారావు, మాదివాడ వెంకటేశ్వరరావు, మాదివాడ రాంబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు..

## భవాని శంకరుడికి ఎమ్మెల్సీ అరుణ్ ప్రత్యేక పూజలు



నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: పట్టణ శివారు పల్లగిరి గట్టుపై శివాలయంలో వేంచేసి ఉన్న శ్రీ భవాని శంకరుడికి కార్తీక మాస చివరి రోజు గౌరి పాడ్యమి సందర్భంగా నిర్వహించిన కుంకుమాభిషేకం, రుద్రా భిషేకం పూజా కార్యక్రమాలలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రా రంభించి, భక్తులకు అన్నప్రసాదాన్ని పంపి ణీ చేశారు. ముం దుగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని శాలువాతో సత్కరించిన ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**పొన్నూరు పురపాలక సంఘము**
**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు**

ఆర్.సి.నెం.443/2023/ఇ1 తేది.13-12-2023

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో జనరల్ ఫండ్ నుండి 4 పనులు నిర్వహించుటకు గాను అర్హత గల సివిల్ కాంట్రాక్టర్ల నుండి పనులు చేయుటకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్లు దాఖలుకు ఆహ్వానించడమైనది. 1.బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ ప్రారంభ తేది. 13-12-2023, సమయము సా.4.00నిఎలకు నుండి, 2. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ నకు చివరి సమయము తేది.28-12-2023, సా.4.00 నిఎల వరకు మరియు 3. టెండర్లు ఓపెనింగ్ తేది. 28-12-2023, సా.4.30 ని.లకు. మిగతా వివరములకు www.tender.eprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.

కమీషనరు,
పొన్నూరు పురపాలక సంఘం.


## పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 26 వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫర్ గర్ల్స్ రీజినల్ లెవెల్ పోటీలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప్రారంభించారు.. తొలుత జెండా ఆవిష్కరణ, క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్, క్రీడాకారుల పరిచయ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. ఆటలతో శారీరక దృఢత్వం పెరుగుతుందని, పోటీతత్వం అలవడుతుందని చెప్పారు. గెలుపు సంబంధం లేకుండా కేవలం క్రీడా స్ఫూర్తితోనే మెలగాలని క్రీడాకారులకు సూచించారు. చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలన్నారు. అనంతరం వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి, కాసేపు ఆటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పులవర్తి కుటుంబ సభ్యులకు తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: పట్టణం లోని పదవ వార్డులో బుధవారం పులవర్తి చిన్న కోటేశ్వరరావు తల్లి మాజీ కౌన్సిలర్ పులవర్తి అంజమ్మ పెద్దకర్మ కార్యక్రమంకు పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు బహుకరణ




మొవ్వ మేజర్ న్యూస్: కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులు కే. రామాంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్ట్ పి బాపమ్మల సంయుక్త ఆర్థిక సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 6 వేలు రూపాయల విలువచేసే కుర్చీలను బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. వేదరాజ్ కు అందించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ డి శంకర్రావు, యడి సి శైలజ, హెల్త్ సూపర్వైజర్లు విజయ్ కుమార్, విజయ కుమారి, రోటరీ క్లబ్ కార్యదర్శి వీ రవిబాబు, పాగోలు రమేష్ బాబు పలువురు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమం



గన్నవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : అంగన్వాడీ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి తెలిపారు. గన్నవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ఉంగుటూరు బాపులపాడు గన్నవరం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సమ్మె చేపట్టారు. దీంతో మూడు మండలాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. కార్యాలయం ఎదుట జరిగిన ఆందోళనలో రవి పాల్గొని మాట్లాడుతూ.. అంగన్వాడీలు అడుగుతున్నది న్యాయమైన సమస్యలు అన్నారు. పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడికి ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయాలని వారు అడుగుతున్నారని, నాలుగున్నర ఏళ్ళు అయినా జగన్ వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. చెప్పిన మాటను ఆచరణలో పెట్టకుంటే భవిష్యత్తులో ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అంగన్వాడీలు ఆడవాళ్లే కదా అని చిన్నచూపు చూస్తే తెలంగాణలో అధికార పార్టీకి ఏ గతి పట్టిందో ఆంధ్ర రాష్ట్రంలో కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కేంద్రాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్నవరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు కనకదుర్గ, నాగలక్ష్మి, రమాదేవి, సాంబ, సిఐటియు నాయకులు పిల్లి మహేష్, బేతా శ్రీనివాసరావు, మల్లంపల్లి ఆంజనేయులు, బెజవాడ తాతబ్బాయి, మిరప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబానికి అండగా ఉండటం అభినందనీయం



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ 10,000 వేల రూపాయలు నగదును వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 32 డివిజన్ చింతగుంటపాలెం గుండు పల్లి వారి వీధిలో అద్దె ఇంట్లో నివాసముంటున్న బత్తుల నాగలక్ష్మి ఇటీవల ప్రమాదంలో గాయపడి మెదడుకు రక్తస్రావం అవడంతో డాక్టర్లు శస్త్ర చికిత్స చేయాలని సూచించారని అన్నారు. 32 డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ గుణం వాసు తమ దృష్టికి తీసుకు వచ్చారని జనసైనికుల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని తండ్రి లేకపోవడం తల్లి ఆసుపత్రి పాలు కావడం దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితురాలి కొడుకుకు స్వచ్ఛంద సంస్థలు మానవతావాదులు స్పందించి ఆదుకోవాలని అన్నారు. గుండుపల్లి వారి వీధి నివాస ప్రజలు తమవంతు సహాయం అందించి బాధితురాలి కుటుంబానికి అండగా ఉండటం అభినందనీయమని బండి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వంపుగడవల చౌదరి, డివిజన్ ఇన్చార్జిలు నాయకులు సి.హెచ్.కొండ మేస్త్రి, పినిశెట్టి వేణు, ఉడుముల బుజ్జి, ఈవనమణిబాబు హేమశ్రీ, కొల్లపల్లిగణేష్, బీరం సుదర్శన్, మంత్రి పృధ్వి, శాయనశివ, జలీల్ తిరుమలశెట్టి రాజు, సోమేష్, తోట రాజేష్ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.





## నదీ తీరాలలో పోలి పాడ్యమి పర్వదిన వేడుకలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నిన్నటితో పూర్తయిన కార్తీక మాసం. మార్గశిర శుద్ధ పాడ్యమి పోలీ అని పేరు. పోలి అనే భక్తురాలు పేరిట నిర్వహించే పర్వదినం పోలీ స్వర్గం. ఈ సందర్భంగా పోలీ స్వర్గ దీపాలు నదీతీరాలలో వదిలిన భక్తులు. కార్తీకంలో నెలరోజులపాటు దీపాలు వెలిగించకపోయినా ఈ ఒక్క రోజు దీపాలు వెలిగిస్తే విశేష పుణ్యమని ఐతిహ్యం. పుణ్య స్థానం ఆచరించి నదిలో దీపాలు వదిలితే ఆ దీపం నేరుగా శివకేశవులకు చేరుతుంది పురాణగాథ వివిధ నదీతీరాలలో పుణ్యస్థానాలకు భక్తులుతరలివచ్చారు. భక్తులు పసుపు, కుంకుమలు పూలు సమర్పించి దీపారాధనలు నిర్వహించారు.

## దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె




**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** బుధవారం పోస్టల్ డిపార్ట్మెంట్ లోని గ్రామీణ డాక్ సేవక్స్ యునియన్లు జెసిఏ గా ఏర్పడి వారి న్యాయమైన డిమాండ్ కోరకు దేశ వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా బుధవారం మచిలీపట్నం లో హెడ్ పోస్టు ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. రెండవ రోజు సమ్మె దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియు సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి యునియన్ నాయకులు కిషోర్, ఉద్యోగస్తులు యస్.శ్రీవరరావు, కా. కె.అమలేశ్వరరావు, కా. టి.యన్.ఆర్.ప్రకాష్, కా. బి.రామకృష్ణ, కా.మెరాది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువజన విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా గోపి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా అవనిగడ్డ పంచాయితీ వార్డు సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నియామక పత్రాలు జారీ చేయడంతో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గోపిని అభినందిస్తూ అందచేశారు. ఈ సందర్భంగా గోపిని జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎం.పి.పి తంగాల సుమతీదేవి,సర్పంచ్ ఉమాలతో పాటు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

## బాబా పై భక్తిని చాటుకున్న సింహాద్రి లక్ష్మీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** షిరిడి సాయి బాబాకు భక్తితో స్వెట్టర్‌ను అలంకరించి జ్ఞాన సాయి మందిరం నిర్వాహకురాలు సింహాద్రి లక్ష్మీ భక్తిని చాటుకున్నారు. అవనిగడ్డ శివారు బందలాయిచెరువులో గల షిరిడి సాయి జ్ఞాన మందిరంలోని షిరిడి సాయి బాబాకు లక్ష్మీ ప్రతిరోజు రాత్రి షట్టర్‌ను అలంకరించి ఉదయం తొలగిస్తున్నారు. దీనితో బాబాను షట్టర్ బాబాగా భక్తులు పిలుస్తూ ఉండటంతో మ రింత మంది భక్తులను ఆకట్టుకుంది. సీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని చలి పెరుగుతున్న తరుణంలో బాబాపై లక్ష్మీకి ఉన్న భక్తితో షిరిడి సాయి విగ్రహా నికి ప్రతి రోజు సాయంత్రం షట్టర్‌తో అలంకరించి ఉదయం తీసేస్తున్నారు. దీంతో భక్తులకు ప్రత్యేక షట్టర్ సాయి బాబా గా అలంకరించడంతో భక్తులు విశేషంగా తరలివచ్చి స్వెట్టర్ బాబాకు పూజలు నిర్వహిస్తున్నారు.

## 15న రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం




**గన్నవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** ఈ నెల 15 వ తేదీన గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. శుక్రవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కృష్ణ సాయి, దంతవైద్యశాల డాక్టర్స్ పరిక్షలు నిర్వహిస్తారు. రిటర్డ్ ఉద్యోగులు తమ ఐడి కార్డును తీసుకొని రావాలి. రిటర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసిన సీఎం జగన్





**నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** పట్టణం లోని ఎమ్మార్వో కార్యాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ అంగన్వాడి హెల్పర్లు, వర్కర్లు చేస్తున్న నిరావధిక సమ్మెకు మద్దతుగా బుధవారం జనసేన తెదేపా నేతలు, తెదేపా రాష్ట్ర అంగన్వాడి సెల్ అధ్యక్షులు ఆచంట సునీత,జనసేన నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవితో కలసి వారి దీక్షకు సంఘీభావం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నా అక్క, నా చెల్లి అంటూ వారికి తోడుగా ఉంటాను అంటూ తన బూటకపు మోసపు మాటలతో జగన్ రెడ్డి అంగన్వాడి మహిళలను నమ్మించి మోసం చేశాడు.గత తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ కేంద్రాలు మనోవికాస కేంద్రాలుగా విరాజిల్లాయి వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఈ రోజు అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారం నాసిరకంగా ఉంటూ పాలు చెప్పనక్కర్లేదు. కోడిగుడ్లు కుళ్లిపోయి పూర్తిగా పాడైపోయినవి ఇస్తున్నారు.4,500 రూపాయలుగా ఉన్న జీతాన్ని గత తెలుగు దేశ ప్రభుత్వంలో రెండు విడతలుగా రూ.11,500లకు పెంచాము.అంగన్వాడి సహాయకులకు రూ.4,500లుగా ఉన్న జీతాన్ని రూ.7,000లకు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మహిళలకు పెంచి నది కేవలం రూ.1000లు మాత్రమే,ప్రతి పనిలోనూ అంగన్వాడీ మహిళలను వినియోగంలోకి తీసుకొని వారిపై అదనపు భారాన్ని ఒత్తిడిని పెడుతుంది. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె పూర్తిగా న్యాయబద్ధమైనది దీనిని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి తెలుగు దేశ ప్రభుత్వం రాగానే వారికి తగిన న్యాయం చేస్తామని వారికి పూర్తిగా అండగా ఉంటామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంటిమాల ప్రవీణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, తెలుగు మహిళ.నాయకులు సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ టీడీపీ బీసీ సెల్ కార్యదర్శిగా ఉప్పుతల శ్రీనివాస్




**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గ టిడిపి పోలిట్ బ్యూరోసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు సెంట్రల్ నియోజకవర్గం 63వ డివిజన్ కి చెందిన ఉప్పుతల శ్రీనివాస్ ను సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి గా నియమించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు శాలువ కప్పి, నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ పనిచేసేటువంటి వారిని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తింపు ఇవ్వడం, వారికి పదవులను ఇవ్వటం తెలుగుదేశం పార్టీలో ఆనవాయితీగా వస్తున్నదని, ఉప్పుతల శ్రీనివాస్ పార్టీ ఎదుగుదలకి పార్టీ కార్యక్రమాలకి, పార్టీ నిర్మాణానికి కూడా సేవలను అందిస్తున్నటు వంటి నేపథ్యంలో అతని సేవలను గుర్తించి,తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి గా నియమించడం జరిగినదని పేర్కొన్నారు.ఏదైతే ఈ జగన్మోహన్ రెడ్డి 4 సంవత్సరాల 8నెలల పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,వారు పడుతున్న ఇబ్బందులను తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని మరిచిపోయి, ప్రజా విధ్వంసకర విధానాలతో ముందుకెళ్తుందని,2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి,ప్రతి ఏడాది జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని అనేకసార్లు హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చినాక ఆ హామీలను గాలికి వదిలేసారని తెలిపారు. తప్పకుండా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి, తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని,పదవులు తీసుకోవడమే కాకుండా ప్రతి ఒక్కరూ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని బొండా ఉమ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటాకృష్ణ మోహన్, ఇప్పిలి రామ్మోహన్,పిరియ సోమేశ్వరరావు, కర్ణం రమణ,. ఆమర్నాథ్ గౌడ్,మరక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తీవ్రంగా నష్టపోయారు మీరైనా ఆదుకోండి

### పంటనష్ట పరిశీలనలకొచ్చిన కేంద్ర బృందానికి టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల, నాయకుల వినతి

**గుడివాడ, మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కనీసం మీరైనా ఆదుకుని న్యాయం చెయ్యాలని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము, ఆపార్టీ నాయకులు పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి వినతిపత్రం అందజేసి, కోరారు. అంతర్ మంత్రిత్వ కేంద్ర బృందం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ నేతృత్వంలోని కేంద్ర బృందం గుడివాడ మండలంలో బుధవారం పర్యటించి, తుఫాను నష్టాన్ని పరిశీలించింది. రామనపూడి, సిరిచింతల పరిసర గ్రామాల్లో పంట నష్టంపై పరిశీలన సమయంలో టీడీపీ నాయకులు కేంద్ర బృందాన్ని కలిశారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన పంట నష్టం వివరాలను వెనిగండ్ల రాము





కేంద్ర బృంద సభ్యులకు అందజేసి, సమస్యను వివరించారు. దెబ్బతిన్న ప్రతి గింజ కొనేస్తున్నాం అంటూ సీఎం, ఎమ్మెల్యేలు చెబుతున్నారని, ఎంత శాతం కొన్నారో నివేదిక ప్రకటించాలని రాము ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తుఫాను వచ్చి పది రోజులు గడుస్తున్నా ఇంకా పంట నష్ట అంచనాలు పొందించడంలోనే అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలో 28 వేల ఎకరాల్లో పంట దెబ్బతిందన్నారు. మినుము విత్తనాలు ఇస్తారో, ఇవ్వరో తెలియక రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ విషయాలన్నీ కేంద్ర బృంద సభ్యులకు తెలియజేసి, రైతన్నలను ఆదుకోవాలని చేతులు జోడించి కోరినట్టు వెనిగండ్ల రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రెసిడెంట్ వాసే మురళి, రామనపూడి సర్పంచ్ మీగడ మురళీధర్, సాయిన ప్రసాద్, సూరపనేని రామకృష్ణ, మనిముక్కు

# బిసిల మీద కపటప్రేమ చూపిస్తున్న వైసీపీ - కోవెలమూడి రవీంద్ర (నానీ)



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి ఓటమి ఖరారు అయ్యిందన్న సంకేతాలతో ఇప్పటికి కూడా కుల పిచ్చితో, 2024లో ప్రతిపక్ష హెూదాలో కూడా తన సామజిక వర్గ వారిని కూర్చోపెట్టుకొవాలని అనుకుంటున్నారని, ఇతని రాక్షస రాజకియ క్రీడలో బిసిలను బలిపశువులు చేస్తున్నారని ఇందుకు ఉదాహరణే 11మందిని ఇంచార్జిలు ప్రకటించటమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... జగన్ రెడ్డి 11మంది వైసీపీ ఇంచార్జిలను ప్రకటిం చారు. ఇందులో మంత్రులు కూడా ఉన్నారంటే వీరి మీద అక్కడి ప్రజలు యెంత అసంతృప్తిగా ఉన్నారో మనము అర్ధం చేసుకోవచ్చు. సిట్టింగ్ స్థానాల్లో వాళ్ళు గెలవరని ఊహించుకొని స్థానాలు మార్చినంత మాత్రాన వారు గెలుస్తారని అనుకుంటే నీ అవివేకమే. నీ జెండా చూస్తే ప్రజలు మిమ్మల్ని పరిగెత్తిస్తారన్న విషయం గుర్తుపెట్టుకోవాలి. నువ్వు యెంత కులవివక్షత చూపుతున్నావంటే గతంలో వైసీపీ గెలిచిదన్న చోట్ల రెడ్లకు ఇవ్వటం, ఓడే చోట బిసిలకు ఇవ్వటం ఉదాహరణకు మంగళగిరిలో రెడ్లకు ఇచ్చావు, ఇప్పుడు ఓడిపోయే సమయానికీ బిసికి ఇచ్చి నటిస్తునావు. బిసిలను దగా చేస్తున్నావు. కపట ప్రేమ చూపిస్తున్నావు. నీ పరాదల రాజకీయం ఇక చెల్లదు. నీ అవినీతి ముఠా ఏ ప్రాంతానికి వెళ్లిన కూడా మిమ్మల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఈనెల 31న ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల 31వ జరిగే ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలుకు తరలి రావాలని వైయస్సార్సీపి గుంటూరు జిల్లా అధ్యక్షులు నూరు బాషా అల్లా భాష పిలుపునిచ్చారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ రాజన్న నాయకత్వంలో ఈ నెల 15న తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ఆవరణంలో జరుగనున్నదని ఈ కార్యక్రమానికిశాసనసభ్యులు ,మంత్రులు ప్రజా ప్రతినిధులు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి దివ్యాంగుల అందరు రావాలని వైయస్సార్సీపి గుంటూరు జిల్లా అధ్యక్షులు నూరు బాషా అల్లా భాష తెలిపారు.

# తుఫాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలి - మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ డిమాండ్

తాడేపల్లి మేజర్ న్యూస్ : మిచింగ్ తుఫాన్ కరువు బాధిత రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేత మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూకి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కె.వి.వి.ప్రసాద్,సి హెచ్. కోటేశ్వరరావు,దోనేపూడి శంకర్,లతో కలిసి వినతి పత్రం అందజేశారు. మిచెంగ్ తుఫాను,కరువు బాధిత రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలని కోరుతూ బుధవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి ఏపీ డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూకి మాజీ ఎమ్మెల్సీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జల్లి విల్సన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సి హెచ్. కోటేశ్వరరావు, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్,వినతి పత్రం అందజేశారు.డిసెంబర్ మొదటివారంలో సంభవించిన మిచెంగ్ తుఫాను వల్ల కోస్తాతీర ప్రాంతం తీవ్రంగా నష్టపోయిందని రైతులు పండించిన పంటలన్నీ నీటమునిగి ధ్వంసమయ్యాయని వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్సీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్,మాట్లాడుతూ వరి పంట సుమారు 10 లక్షల ఎకరాల్లో రైతాంగం నష్టపోయిందని అన్నారు. వరితోపాటు మొక్కజొన్న. పొగాకు, ప్రత్తి,



మిర్చి, అరటి, బొప్పాయి, పూలు, కూరగాయ పంటలు, పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో తుఫాను, కరువు ప్రభావిత ప్రాంతాలను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధి బృందం పర్యటించి సమస్య తీవ్రతను గుర్తించిందని తెలిపారు.అలాగే ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావ స్థితి వల్ల కరువు ఏర్పడి రాయలసీమ జిల్లాలు ప్రకాశం జిల్లాతోపాటు 20 జిల్లాల్లోని 70 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కరువు, తుఫాను వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం తీవ్ర నష్టానికి గురైందని అన్నారు. వేలాదిగా వ్యవసాయ కార్మికుల కుటుంబాలు వలసలు వెళ్లారని తుఫాను ప్రభావంతో మత్సకారులు, చేనేత కార్మికులు ఆక్వా కల్చర్ దెబ్బతిన్నాయని. రోడ్లు పూర్తిగా దెబ్బతిని,రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైందని విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్నదని ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించి, తుఫాను, కరువు నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి రాష్ట్రానికి రూ.1000 కోట్లు తక్షణ సాయం ప్రకటించాలని అన్నారు. నష్టపోయిన పం టలను గుర్తించి అక్రమాలు జరుగకుండా ఎన్యూ మరేషన్ చేయాలని కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ప్రతిగ్రామంలో స్థానిక ప్రజాప్ర తినిధితోపాటు రైతు సంఘాల బాధ్యులను ఎన్యూమరేషన్ కమిటీలో వేయాలని అన్నారు.రాష్ట్రంలోని తక్కువ వర్షపాతం నమోదైన 470 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని అన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు, ఉద్యాన పంటలకు రూ.75 వేలు చొప్పుననష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.2012లో భూపేంద్ర హుడా కమిటీ సిఫార్సుల ప్రకారం, ప్రస్తుతం పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా నష్టపరిహారం నిర్ణయించాలని అన్నారు.అన్ని పంటలకు పంటల భీమా వర్తింపచేయాలని రైతులు, కౌలు రైతులు అన్ని రకాల రుణాలను మాఫీచేయాలి. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల వలసల నివారణకు 200 రోజులు పని కల్పించి, రోజుకు రూ.600లు కూలీగా ఇవ్వాలని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దుచేయాలని అన్నారు. మత్స్యకారులు, చేతివృత్తిదారులు, చేనేత కార్మికులు ఆక్వా రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు, సిపిఐ ఎన్ టి ఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,పాల్గొన్నారు.

# చర్చికి ఆర్థిక సహాయం అందజేత



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 23వ వార్డు లోని గుండారావుపేట చర్చి మరమ్మతులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) స్థానిక డివిజన్ టీడీపీ నేతల ద్వారా చర్చి పాస్టర్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలు, చర్చి, మసీద్ లకు తన వంతు సహాయం అందిస్తానని కోవెలమూడి రవీంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లామ్ వర్ధన్ రావు, మాజీ కార్పొరేటర్ గంటా పెద్దబ్బాయి, గంధం చలపతి,యాకోబు, టైలర్ బుజ్జి,షేక్ మధున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి హేట్స్ జగన్ రెడ్డి : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: భవిష్యరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 56వ డివిజన్ నెహ్రూ నగర్ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను వివరిస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మహమ్మద్ నసీర్, జనసేన గుంటూరు నగర అధ్యక్షులు నేరళ్ళ సురేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే ఎటువంటి అభివృద్ధి లేకుండా జగన్ రెడ్డి మాత్రం ఆడదామా ఆంధ్ర పాడుదాం ఆంధ్ర అంటూ ప్రజల్ని మభ్యపెడుతున్నాడని రాష్ట్రంలో ఒకపక్క యువత నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే వారి ఉద్యోగాలు కల్పించకుండా ఈరోజు వారి జీవితాలుతో చెలగాటలాడుతున్నాడని తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను పట్టించుకునే పరిస్థితులు లేవని ముఖ్యంగా మహిళలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న జగన్ రెడ్డి అంగన్వాడి ఉద్యోగస్తులను, డోక్రా సంఘాలను నానా రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నాడని, మద్యపాన నిషేధం అని చెప్పి మద్యాన్ని విచ్చలవిడిగా తన సొంత బ్రాండ్లతో అమ్మకాలు చేస్తూ నల్లధనాన్ని వెనకేసుకుంటున్నాడని, ఈరోజు అన్ని వర్గాల ప్రజలు జగన్ రెడ్డి పాలన చూసి అసహ్యించుకుంటున్నారని జగన్ రెడ్డి ఎప్పుడు దిగిపోతాడా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని రాబోయే ఎన్నికలలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాలం ముకుంద రావు , గుడిపల్లి వాణి, నవీన్ యర్రగోపు నాగేశ్వరావు, బత్తిన శంకర్ బిట్రగుంట మల్లికా, పులిగడ నాగేశ్వరావు, గోపి, త్రిపుర, %ఎఐజా% హుసేన్, వేములకొండ శ్రీను, యాద్దాల రమేష్, నారాయణ, హరి లోకేశ్వరి, కుమారి, సావిత్రి, సముద్రాల గణేష్,ఖాదర్, రామకృష్ణ, శేషయ్య, అర్వపల్లి తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శి మీద దాడి చేసిన వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని సోమవారం 16వ వార్డ్ సచివాలయం లో ఎన్విరాన్మెంట్ కార్యదర్శి (గ్రేడ్-2)ఆకుల అశోక్ పైన దాడి జరిపిన వారి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని , ఆకుల అశోక్ కి మంగళవారం సంఘీ బావం తెలిపారు ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ 13/2020 గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకట రామిరెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర నాయకులు బత్తుల అంకమ్మ రావు,నిఖిల్ ,కిషోర్ ,భార్గవ్ ,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ హరీష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ప్రతినిది కె. బుల్లియ్య, రాష్ట్ర వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ప్రత్రిక ప్రకటన విడుదల చేశారు.

# క్రీస్తు బోధనలు అనుసరించాలి: బూర్ల

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి శాంతియుత జీవితం సాగించాలని ప్రతిపాడు టిడిపి ఇన్చార్జ్ బూర్ల రామాంజనేయులు కోరారు. గుంటూరు మండలం తురకపాలెం గ్రామ 25వ ఎపిఫానియ లూథరన్ దేవాలయం వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు గ్రామ ప్రజలందరికి క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగదేశం పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీను, గుంటూరు రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు లీలా మలేశ్వరావు, రూరల్ మండల ఉప అధ్యక్షులు తెలమేకల రమేష్, గ్రామ అధ్యక్షులు శంకర్, గోవింద్, పచ్చల సురేష్ ,దొడ్డా శౌరిబాబు, అహ్మద్, నాగయ్య , పౌలేష్,మరియు లూథరన్ దేవాలయం సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో పోలి స్వర్గం పూజ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్:మండల పరిధిలోని సంగం జాగర్లమూడి గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక మాసం చివరి రోజు పోలి స్వర్గం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాలో ప్రత్యేకంగా స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సతీమణి అన్నాబత్తుని పుష్ప , డాక్టర్ నల్లూరి తనూజ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం అమ్మవారికి ధూపదీపా నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రావి ప్రశాంతి రాంబాబు దంపతుల సౌజన్యంతో దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో 7000 ఏడు వేల మందికి అన్నప్రసాదం వితరణ అందజేశారు. దాత రాంబాబు మాట్లాడుతూ పోలి స్వర్గ పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదం వితరణ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నానని అమ్మవారి ఆశీస్సులు తమ కుటుంబానికి, దేవాలయానికి విచ్చేసిన భక్తులకు, ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో పద్మ, అర్చకులు, కాళీ ప్రసాద్, న్యాయవాది, పరుచూరు వెంకట సుబ్బారావు, రావి మణి కుమార్ , రావి కిరణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వివిఐటి బాలోత్సవ్-2023



పెదకాకాని మేజర్ న్యూస్ : మూడు రోజులపాటు వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్ 2023 వేడుకలు బాలబాలికల తీపి గుర్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధురానుభూతుల మధ్య ఘనంగా ముగిసాయి. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలకు దేశవ్యాప్తంగా వందలాది పాఠశాలల నుండి వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు పోటీలలో పాల్గొనగా మూడు రోజులపాటు 15000 మంది ప్రేక్షకులు ఈ వేడుకకు హాజరయ్యారు. 20అంశాలు 61 విభాగాలుగా జరిగిన ఈ పోటీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతోపాటుగా రెండు ప్రత్యేక బహుమతులను పోటీదారులకు అందించారు. బాలోత్సవ్ నందు నూతనంగా ప్రవేశ పెట్టిన శాస్త్రసాంకేతిక ప్రదర్శనశాల కార్యశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి చైర్మన్ డాఎ కె. హేమచంద్రారెడ్డి ప్రారంభించారు ఉపాధ్యాయులకు సందేసం అందజేశారు. ప్రతిభ అన్నిచోట్ల ఉంటుందని దానిని వెతికి వెలికితీయాల్సిన భాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు. ఉన్నత విద్యా, పాఠశాల విద్య ఎలయికతో మెరుగైన విద్య అందజేయవచ్చని అభిలషించారు.బాలల వికాసం సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయుటలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలకు తొలి రోజు నుండి విశేష స్పందన లభించి బారీ స్థాయిలో జనసందోహం హాజరయ్యారు. మూడు రోజులపాటు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. చివరి రోజయిన మూడవరోజు విచిత్ర వేషధారణ, శాస్త్రీయ, జానపద బృంద నృత్యాల నడుమ వివిఐటి ప్రాంగణం కోలాహలం నెలకొన్నది. జానపద నృత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలు ఊగించాయి. 64 బృందాలు 3 వేదికల వద్ద జాతర వాతావరణాన్ని సృష్టించాయి. 36 శాస్త్రీయ నృత్య బృందాలు 2 వేదికలపై ఉత్సాహంగా సాగాయి. విచిత్ర వేషధారణ పోటీలలో పాల్గొన్న చిన్నారులు విశేషంగా ఆకర్షించారు. వారు ప్రదర్శించిన ప్రదర్శనలు తెలుగు కళలను సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉన్నాయి. మూడు రోజులపాటు జరిగిన సమాజానికి హితవు పలికే విధంగా వారి ప్రదర్శనలు చేసారు. ఈ కార్యక్రమం ముగింపు వేడుకలకు ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మరియు తెలుగు బాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ పాల్గొని బాలోత్సవ్ పోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు

## అగ్రిగోల్డ్ బాధితుల కు ఇచ్చిన హామీలు నెరవేర్చిన వారికే మా మద్దతు



పొన్నూరు మేజర్ న్యూస్ : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ మద్దతు ఉంటుందని సిపిఐ పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలంటూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీరంగా విగ్రహం వద్ద బుధవారం సిపిఐ పార్టీ పొన్నూరు పట్టణ అధ్యక్షులు ఆరేటి రామారావు అధ్యక్షతన అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష జరిగింది. గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు సిపిఐ పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ ఆర్సిపి పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిగా చెల్లింపులు చేయాలని, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా ఉంటే రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. నేటి ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడి హోదాలో విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల ఆమరణ నిరహార దీక్షలను నిమ్మరసం ఇచ్చి, విరమింప చేయడానికి 23.03.2017 వ తేదీన వచ్చి, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో 1183 కోట్లు, 6 నెలల్లో వడ్డీతో సహా అందరికీ పూర్తి న్యాయం చేస్తానని, మరణించిన బాధిత కుటుంబాలకు 10 లక్షల రూపాయలు పువ్వులో పెట్టీ ఇస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరచి, అగ్రిగోల్డ్ బాధితుల పైన సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని, గత ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగ్మోహన్ రెడ్డి రాబోవు ఎన్నికల లో అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లు కావాలంటే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేకుంటే నిన్ను ఇంటికి పంపించడం ఖాయమన్నారు. పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యన్నారాయణ మాట్లా డుతూ అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటుందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న బాధలను ఆయన వివరిస్తూ రానున్న కాలంలో ఏ ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు ఆత్మహత్య చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి తాళ్లూరి అప్పారావు మాట్లాడుతూఅగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల లోపు న్యాయం చేయాలని, లేకుంటే కుర్చీని కోల్పోతారు. రానున్న కాలంలో ఇంకో మరణం జరగకుండా చూడాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో ఈ నెల 4 వ తేదీ నుండి అన్ని నియోజ కవర్గాలలో రోజుకు ఒక్క నియోజక వర్గంలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షల్లో భాగంగా అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష జరుగుతుందని, పొన్నూరు నియోజక వర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి పుప్పాల సత్యన్నారాయణ అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షల్లో కూర్చున్న అగ్రిగోల్డ్ బాధితులకు సంఘీ భావం తెలియజేస్తూ, సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అసోసియే షన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు సారథ్యంలో అనేక ఉద్యమాలు చేయడం వలన కొంత న్యాయం జరిగిందని. కానీ పూర్తి న్యాయం జరగలేదని, చివరి బాధితుని కి చివరి పైసా వచ్చే వరకు సిపిఐ పార్టీ అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లూరి అప్పారావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ %ఒ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలలో భాగంగా డిసెంబర్ 13 వ తేదీ ఒక్కరోజు దీక్షను పొన్నూరులో జరుగుతుందని. ప్రభుత్వం చివరి బాధితునికి బాధ చివరి పైసా సహా చెల్లించకుంటే ఎవరైతే బాధితులకు అండగా ఉంటామని హామీ ఇస్తారో వారికే ఓట్లు వేసి కొత్త ప్రభుత్వాన్ని ఎన్ను కొంటారని అన్నారు. ఇంకో మరణం జరగకుండా చూడాల్సిన బాధ్యత జగన్మో హన్ రెడ్డి దేనని అన్నారు. ఈ కార్యక్రమం లో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ విజయవాడ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, ఏఐటీయూసీ నాయకులు హనుమంతరావు, మహిళా సమైఖ్య రెంటాల కుమారి , షేక్ రషీద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, రెంటాల బాబు రైతు కూలి సంఘం, గంగాదేవి, జనసేన నాయకులు దేశంశెట్టి సూర్య, షేక్ కరిముల్ల, నాగభూషణం, మల్లిపోయిన గోపి, శ్రీధర్,యన్నం నాయుడు, అశోక్, దేవిరెడ్డి గోపి తదితర జనసేన నాయకులు అగ్రిగోల్డ్ బాధితులకు సంఘీభావం తెలియజేశారు. ఉమామహేశ్వరావు, టి. యోహన్, నాగేశ్వరావు, శేఖర్, మూర్తీ, సుధాకర్, వెంకటేశ్వరావు, ప్రదీప్, రామకృష్ణ, పులిపాటి వెంకటేశ్వర్లు, సింహా మరియు అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలి : బిజెపి జిల్లా కిసాన్ మోర్చా



గుంటూరు సిటీ మేజర్ న్యూస్: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలోలి మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని%ఓ% రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించిన అనంతరం జాయింట్ కలెక్టర్ రాజకుమారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిధులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండురంగ విఠల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమ నరేంద్ర కుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. పాండురంగ విఠల్ మాట్లాడుతూ తుఫాను వల్ల జిల్లాలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తేమశాతాన్ని చూడకుండా రైతులు వద్ద పండించిన వరి మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయాలని మిగిలిన పంట రైతులకు కనీసం ఎకరాకి 50 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, పంట రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు అకాల తుఫాన్ కీ నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది. రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మొద్దు నిద్ర విడనాడి రైతులు పడుతున్న కష్టాలను గమనించి రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు మిచాంగ్ తుఫానులో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలి. పంట కోల్పోయిన రైతుల రుణాలను మాపీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎరువు విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలి. ప్రతి రైతులు పంటల బీమా అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి.. రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ రైతు వ్యతిరేక ఈరాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని కనీసం కేంద్రం విడుదల చేసిన తక్షణ సాయాన్ని కూడా విడుదల చేయలేనటువంటి ఈప్రభుత్వం కొనసాగే నైతిక విలువను కోల్పోయింది. తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయకుంటే సీఎం ఇంటిని ముట్టుడిస్తాం. ఈప్రభుత్వంలో ఉద్యోగులు సైతం రోడ్ల పైకి ఎక్కే దుస్తితి ఏర్పడింది. రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయం అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయకుంటే ప్రజా ప్రతినిధి లను రోడ్లపై తిరగనివ్వం. ప్రభుత్వం రైతుల విషయంలో స్పందన లేకుంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను అధికారుల ద్వారా రైతులకు అందజేస్తాం. తుఫాన్ ప్రభావంతో రైతులు ఆందోళన పడుతుంటే ముఖ్యమంత్రి ప్యాలెస్ వదలి రావడం లేదు. వరి, పత్తి, మిరప, మొక్కజొన్న, పొగాకు, అరటి, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నష్టపోయిన రైతులను ఆదుకో వాలి. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తులిమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా మార్కెట్ యార్డు సెల్ కన్వీనర్ రాయ నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి సుధాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారుపల్లి సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సీతారామయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, ఉపాధ్యక్షులు పద్మనాభం, కార్యదర్శులు జూపూడి దుర్గాభవాని, కత్తి మేరీ సరోజిని, ఏలూరి లక్ష్మి, దానబోయిన శివయ్య, అసెంబ్లీ కన్వీనర్లు కన్నా రవి దేవరాజ్, వరికూటి వీరసుధాకర్, పంచుమర్తి ప్రసాద్, దర్శనం శ్రీనివాస్, మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, నడ్డి నాగమల్లేశ్వరి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి, అనుమోలు ఏడుకొండలు గౌడ్, రాచుమల్లు భాస్కర్ రాకేష్ జి, లాలా స్వాతి, తోట శ్రీనివాసు, అప్పిశెట్టి రంగా, పడమర రాధాకృష్ణ, నాగేశ్వరరావు, కోలా రేణుకాదేవి, రమణ, నాగమల్లేశ్వరి, కారంశెట్టి రమేష్, తరుణ్ కుమార్, జితేంద్ర గుప్తా, నాగిరెడ్డి, రమేషు, కంచర్ల రాజేష్, కామేపల్లి వెంకటేశ్వర్లు, సాంబయ్య, శోభన్ బాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరసన దీక్ష సంఘీభావం తెలిపిన టిడిపి



మంగళగిరి మేజర్ న్యూస్: అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం బెదిరిస్తూ ఇచ్చిన సర్క్యులర్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ అన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా మంగళగిరిలో అంబేద్కర్ సెం టర్లో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్ష శిబిరాన్ని బుధవారం ఆమె సందర్శించి ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అంగన్వాడీలకు తెలంగాణ కన్నా వేతనాలు అదనంగా పెంచుతానని హామీ ఇవ్వడం జరిగిందని ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరిం చాలని వినతి పత్రాలు అందించినప్పటికీ పట్టించుకోలేదని విమర్శించారు. సమ్మె ప్రారంభమైన తర్వాత బెదిరిస్తూ ప్రభుత్వం సర్క్యులర్లను విడుదల చేయడం దారుణమైన అన్నారు. అంగన్వాడీలు బెదిరిస్తే భయపడరని అన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు అంగనవాడి ఉద్యమాలను అణిసివేయాలని చూసిన పాలకులకు అంగన్వాడీలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం సమస్య పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేస్తానని చెప్పిన జగన్ మాట తప్పి మడమ తిప్పారని ఆరోపించారు. కనీసం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచాల్సిన బాధ్యత జగన్ ప్రభుత్వంకు లేదా అన్నారు. గ్రాడ్యుటీ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కోసం చేపట్టిన దీక్షలు అంబేద్కర్ సెంటర్లో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని టిడిపి ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి మద్దతు తెలియజేశారు. అంగన్వాడీలకి ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు దామర్ల రాజు, కారంపూడి అంకమ్మరావు, ఎం రమేష్, తోట పార్థసారథి, షేక్ సుభాని తదిత రులు పాల్గొన్నారు. ఆవాజ్ మద్దతు సమ్మె శిబిరాన్ని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి శిష్టి సందర్శించి మద్దతు తెలియజేసి మాట్లాడారు. అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా సంఘం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, వల్లూరి భారతి, సింహాద్రి సుమ, సింహా ద్రి నిర్మల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసి మాట్లాడారు. సిపిఎం మద్దతు అంగ న్వాడీల సమ్మె శిబిరాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చాంగాయ్య, ఎం రవి, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమ లాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలా జీ, సిపిఎం సీనియర్ నాయకులు ఎం పకీరి యా సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు హేమలత, జయశ్రీ, సుహాసిని, రుక్మిణి పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం



తెనాలి,మేజర్ న్యూస్:సమాజంలో సేవా సంస్థల పాత్ర ప్రముఖమని అందులోనూ రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంస్థ చేస్తున్న సేవలు ప్రత్యేకతను సంతరించుకున్నాయని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ అన్నారు. స్థానిక కార్యాలయంలో బుదవారం ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్లబ్ సేవలను అభినందిస్తూ అభినందన సభ జరిగింది. సభకు తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్ అధ్యక్షత వహించారు. రత్నాకర్ మాట్లాడుతూ 2024 సంవత్సరానికి గాను ఫెడరేషన్ సభ్యులైన 34మందికి పోస్టల్ ప్రమాద భీమా రోటరీ అందించడం హర్షణీయమన్నారు. రూ 14,400 ఇన్సూరెన్స్ మొత్తాన్ని క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళి ద్వారా రోటరీ కార్యవర్గం చెల్లించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ తెనాలి డివిజన్ అధ్యక్షులు మంచికలపూడి రవి కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు సేవలు గుర్తించి క్లబ్ ద్వారా పోస్టల్ ప్రమాద భీమా కల్పించడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు పావులూరి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిలా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కారంలో జర్నలిస్టులు ముందుంటారని వారి సేవలు ఉన్నతమైనవని ప్రశంసించారు. జర్నలిస్టులకు తమవంతు సేవలు అందించడంలో ముందుంటామని, రోటరీ క్లబ్ సెక్రెటరీ నల్లూరి వెంకేశ్వర్లరావు, కోగంటి శ్రీనివాసరావు, డి మురళి కృష్ణ, కటారి చేతన్ రాజ్, క్లబ్ పూర్వ అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణ చంద్ అన్నారు. అనంతరం పోస్టల్ ప్రమాద భీమా బాండ్ పత్రాలను ఫెడరేషన్ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు పుట్ల పున్నయ్య, మేకల సుబ్బారావు, గురిందపల్లి ప్రభాకరరావు, బచ్చు సురేష్ బాబు, ఎస్ ఎస్ జహీర్, ఎన్ జె శామ్యూల్, గుమ్మడి ప్రకాశరావు, అచ్యుత సాంబశివరావు, సిహెచ్ చంద్రశేఖర్, మునిపల్లి శ్రీకాంత్, బొరిగొర్ల చంద్రమోహన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో రాష్ట్రానికి మంచిరోజులు



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజలిచ్చిన అధికారాన్ని అడుగడుగునా దుర్వినియోగం చేయటమే కాకుండా తన అసమర్ధ పాలనతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. ప్రజలెవరూ అధైర్యపడవద్దని రానున్న మూడునెలల్లో రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి రూపొందించిన ప్రమాదంలో ప్రజాస్వామ్యం గోడప్రతులను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రం ఒక నియంత చేతిలో చిక్కి అల్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో అంభేడ్కర్ రాజ్యాంగం బదులు జగన్ రాజ్యాం గం రాజ్యమేలుతోందని ధ్వజమె త్తారు. జగన్ పాలనలో వాక్ స్వాతం త్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ ని రాష్ట్ర ప్రజలు కోల్పోయారన్నారు. నాలుగేళ్ల తొమ్మిది నెలల కాలంగా సాగుతున్న వైసీపీ దాష్టీకాలను ప్రశ్నిస్తే ఎంతటివారినైనా నిర్బం ధిస్తున్నారని, అరెస్ట్ లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకి ఏదన్నా కష్టమొచ్చినా , ఎలాంటి ఆపద కలిగినా ప్రజాప్రతినిధులకు చెప్పు కుంటారన్నారు. అలాంటిది కంటికి రెప్పలా కాపాడాల్సిన నేతలే సమస్యగా మారితే ప్రజలు ఇంకెవ్వరికీ చెప్పుకోవాలన్నారు. పంచభూతాలను దోచుకుంటున్న వైసీపీ నేతలు చివరికి ప్రజలు ప్రయాణించే రహదారులను సైతం కబ్జా చేస్తున్నారంటే పరిస్థితులు ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకున్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. వైసీపీ దుర్మార్గాలను , అరాచకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. ప్రజలతో మమేకం అవుతూ మేమున్నాం అన్న భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలిచ్చిన గొప్ప పాలనా అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న వైసీపీ నేతలు చరిత్ర హీనులుగా మిగిలిపోనున్నారన్నారు. వైసీపీ ఊసే లేని ఆంధ్రప్రదేశే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రజల ఆశీస్సులతో టీడీపీ జనసేన ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావటం తథ్యమన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ , రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజిని , పార్టీ నేతలు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, మిద్దె నాగరాజు, వడ్డె సుబ్బారావు, జడ సురేష్, శీలం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా " థాంక్స్ గివింగ్ డే " కార్యక్రమం



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు 4వ లైనులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో " థాంక్స్ గివింగ్ డే " కార్యక్రమంను ఇటీవల నిర్వహించారు. ఈ సందర్బంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల కుమార్ మాట్లాడుతూ చిన్నపాటి నుండే విద్యార్థులు నైతిక విలువలు, సామాజిక అంశాల పట్ల అవగాహన, స్నేహ భావంను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో దాగివున్న మేధా శక్తిని పెంచడానికి క్రీడలు బాగా ఉపయోగపడతాయని ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడని ఫ్యాషన్ గా మలచుకోవాలని పేర్కొన్నారు. జీవితంతో దైర్యంగా ఉండి కష్టాలను ఎదుర్కొని ప్రతీ ఒక్కరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తునట్లుగా చెప్పారు. " థాంక్స్ గివింగ్ డే " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, స్వధార్ హోమ్ ను సందర్శించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, ఫలహారాలు, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, తదితర వాటిని పంపిణీ చేశారు. ఇంత గొప్ప కార్యక్రమంకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలను ప్రమీల కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి ఎం శ్రీనివాసరెడ్డి, ఏ జి ఎం రామిరెడ్డి, ఏవో రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, పిఈటీ వాసు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధి చర్యలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నగరంలోని శివారు ప్రాంతాలు విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 50వ డివిజన్ లోని శారదా కాలని ప్రధాన రహదారి 121.50 లక్షల రూపాయలతో సి.సి రోడ్డు నిర్మించుటకు స్థానిక ప్రజలతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని 50వ డివిజన్ లోని శారదా కాలని ప్రధాన రహదారి నిర్మించుటకు శంకుస్తాపన చేశామని, ఈ రహదారి వేయుట వలన స్థానిక ప్రజలకే కాక, మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు వైపు వెళ్ళుటకు మరియు అమరావతి రోడ్డు వైపు వెళ్ళుటకు అనువుగా ఉంటుందని తెలియచేశారు. ఇప్పటికే సదరు ప్రాంతంలోని సైడు కాలువలు నిర్మించుట పూర్తయిందని, ప్రస్తుతం సదరు ప్రాంతంలో రోడ్డు మార్జిన్ల యందలి ఆక్రమణలను తొలగించి, రోడ్డు విస్తరించి 121.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. అలాగే నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల మత మరియు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తు న్నారని తెలియచేశారు. గుంటూరు నగరాభివృద్ధికి గౌరవ యం.యల్.ఎ లు, యం.యల్.సి లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్ర బాబు, వై.ఆ.ఆర్.సి.పి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా, ఈ.ఈ కోటేశ్వర రావు, డి,ఈ,ఈ శ్రీనివాసరెడ్డి ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు,స్థానిక వై.సి.పి నాయకులు రాజేష్ బాబు, కొండమ్మ,ఆర్,వి,కోట కుమార్,మాబు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయాల్లో వాలంటీర్ల పోస్ట్ కు ఇంటర్వ్యూలు



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డ్ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వార్డ్ వాలంటీర్ల పోస్ట్ లకు బుధవారం డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, కె.రవీంధ్ర లు ఇంటర్వ్యూలు నిర్వహించారని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని వార్డ్ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 58 వాలంటీర్ల పోస్ట్ లకు ఆన్ లైన్ ద్వారా 322 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో కొందరికి సరైన ధ్రువ పత్రాలు లేనందున 99 దరఖాస్తులు రిజెక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తుల పరిశీలన అనంతరం 223 మందిని అర్హులుగా ప్రకటించగా వారిలో 120 మంది ఇంటర్వ్యూకి హాజరయ్యారని తెలిపారు. వాలంటీర్లుగా ఎంపికైన వారి ఫోన్ కి మెసేజ్ వస్తుందని, ఎంపిక కాబడిన వార్డు వాలంటీర్లు ఈ నెల 18 నుండి విధుల్లోకి చేరవలసియుండునని తెలిపారు.

## రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానం - మన్నవ మోహనకృష్ణ




గుంటూరు, మేజర్ న్యూస్ : "రాష్ట్రంలో జగన్ రెడ్డి వ్యవసాయ వ్యతిరేక విధానాలతో అన్నదాతల ఆత్మ హత్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో రోజుకో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడని ఎన్సీఆర్బీ రిపోర్ట్-2022 స్పష్టం చేసింది. 2022 ఏడాదిలో మొత్తం 369 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2022 ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం వ్యవసాయం రంగంపై ఆధారపడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు కలిపి మొత్తం 917 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వారానికి సగటున 11 మంది వ్యవసాయ కూలీలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ 3వ స్థానంలో ఉండటం అత్యంత బాధాకరం." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల విడుదలైన ఎన్సీఆర్బీ నివేదికపై మంగళవారం ఆయన గుంటూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... నేషనల్ క్రైం బ్యూరో రికార్డ్స్ నివేదిక ప్రకారం 2019లో 628 మంది, 2020లో 564 మంది, 2021లో 481 మంది, 2022 లో 369 మంది, 2023లో సరాసరి 510 చొప్పున మొత్తం నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో 2,500 మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. 2017, 2018తో పోలిస్తే జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని సాక్షాత్తూ ఎన్సీఆర్బీ నివేదికే స్పష్టం చేసిందన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం 2019, 2020 వరుసగా రెండు ఏడాదుల్లో దేశంలోనే అత్యధికంగా రైతులు, వ్యవ సాయ కూలీలు బలవన్మరణాలకు పాల్పడ్డ రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర, కర్ణాటక తర్వాత ఏపీ 3వ స్థానంలో నిలిచిందని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ2వ స్థానంలో నిలవడం విచారకర మన్నారు. వాస్తవానికి ఎన్సీఆర్బీ నివేదిక కంటే రెండు రెట్లకు పైగానే అంటే సుమారు 7 వేల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆయన వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరు కుపోయారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, రైతు భరోసా, పంట నష్ట పరి హారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు డ్రిప్, యంత్రపరికరాల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కేంద్ర ప్రయోజిత పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వక పోవడం తో సన్న, చిన్నకారు రైతులకు రాయితీలు అంద కుండా పోతున్నాయని, ఫలితంగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ప్రయోజనాలు దక్కక అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి పరిస్థితులు దాపరించాయన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.7లక్షల పరిహారం హామీ ఎక్కడ సక్రమంగా నెరవేరడం లేదని, అన్నదాతలను ఆదుకోకపోవ డంతో అప్పుల భారం పెరిగి రైతులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని అన్నారు. రైతుకు వెన్నుద న్నుగా నిలిచిన చంద్రన్న పాలన చంద్రన్న పాలన లో ఇరిగేషన్‌కు రూ.68 వేల కోట్ల వ్యయంతో 62 ప్రాజెక్టులను చేపట్టి, 24 ప్రాజెక్టులు పూర్తి చేసి... 32 లక్షల ఎకరాలకు సాగు నీటి స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వడం జరిగిందని మోహనకృష్ణ పేర్కొన్నారు. కాలువల నిర్వహణ, నీటి నిర్వహణతో కష్టం లేకుండా చేశారని, రైతుల్ని ఆదుకునేందుకు చంద్రన్న ప్రభుత్వం రాయితీపై విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు, ఉద్యాన రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, ఉచితంగా సూక్ష్మపోషకాలు ఇవ్వడంతో పాటు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం చేసి చంద్రన్న రైతులకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నా రు.

## ఘనంగా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలు



గుంటూరు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ జన్మదినం సందర్భంగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మరియు జిల్లా తెలుగుదేశం నేతలు మరియు ప్రత్తిపాడు టిడిపి నేతల ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మరియు గుంటూరు పార్లమెంట్ కార్యాలయం మరియు ప్రత్తిపాడు కార్యాలయాలలో ఘనంగా కేకులు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి , జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాస్ రావు, ఐటీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు ,జిల్లా రైతు ఉపాధ్యక్షులు కుర్రి సుబ్బారెడ్డి ,గుంటూరు అర్బన్ టీడీపి కార్యనిర్వాహక కార్యదర్శి నిశంకర అమర్నాద్, తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల ఆగస్టియాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతలపాటి రామారావు,తెలుగుయువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, టిడిపి నాయకులు తాతిరెడ్డి లక్ష్మారెడ్డి,ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెలివేల సుబ్బారావు,47వ డివిజన్ టీడీపి అధ్యక్షులు దాది గోపాల్, కొల్లి నాగుల్,పాతకమూరి కోటేశ్వరావు, ప్రత్తిపాడు టిడిపి నాయకులు మల్లికార్జునరావు తెలుగుయువత నాయకులు చిక్కాల శివకుమార్,గుంటుపల్లి కుమార్ స్వామి ,బుల్లా కుమార్ బాబు ,ఆలా సతీష్,గుంజుపల్లి నవీన్ ,కల్లూరి అవినాష్, మోహన్, శొంఠినేని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా " థాంక్స్ గివింగ్ డే " కార్యక్రమం

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు 4వ లైనులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో " థాంక్స్ గివింగ్ డే " కార్యక్రమంను ఇటీవల నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల కుమార్ మాట్లాడుతూ చిన్నపాటి నుండే విద్యార్థులు నైతిక విలువలు, సామాజిక అంశాల పట్ల అవగాహన, స్నేహ భావంను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో దాగివున్న మేధా శక్తిని పెంచడానికి క్రీడలు బాగా ఉపయోగపడతాయని ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడని ఫ్యాషన్ గా మలచుకోవాలని పేర్కొన్నారు. జీవితంతో ధైర్యంగా ఉండి కష్టాలను ఎదుర్కొని ప్రతీ ఒక్కరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లుగా చెప్పారు. " థాంక్స్ గివింగ్ డే " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, స్వధార్ హోమ్ ను సందర్శించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, ఫలహారాలు, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, తదితర వాటిని పంపిణీ చేశారు. ఇంత గొప్ప కార్యక్రమంకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలను ప్రమీల కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి ఎం శ్రీనివాసరెడ్డి, ఏ జి ఎం రామిరెడ్డి, ఏవో రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, పిఈటీ వాసు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటక రంగా అభివృద్ధికి ప్రభుత్వం కృషి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో్ : నాటకరంగం అభివృద్ధికి, పేద, మధ్యతరగతి కళాకారులను ప్రోత్సహించాలన్నా ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర చలన చిత్ర టి. వి , నాటక రంగ అభివృద్ధి సంస్థ నంది నాటకోత్సవాల తుది ప్రదర్శన పోటీలను గుంటూరులో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించనున్నదని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ , రాష్ట్ర చలన చిత్ర టి. వి , నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని డిఆర్సీ హాలులో నందినాటకోత్సవాలపై రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ , రాష్ట్ర చలన చిత్ర టి. వి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ , రాష్ట్ర చలన చిత్ర టి. వి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో డిసెంబరు 23 నుంచి 29 వరకు నందినాటకోత్సవాలు ఫైనల్ ప్రదర్శనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టి. వి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.నందినాటకోత్సవాల ప్రిలిమనరీ ప్రదర్శనలు సెప్టెంబరు 6వ తేది నుంచి 18వ తేదీ వరకు జరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 115 ఎంట్రీలను ఆయా ప్రాంతాల్లోనే న్యాయనిర్ణేతలు ప్రదర్శనలు తిలకించి, 38 ప్రదర్శనలను తుది ప్రదర్శనలకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. తుది ప్రదర్శనలో పద్య, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటికలు, బాలలనాటిక, కళాశాల లేదా యూనివర్సిటీ నాటిక (స్టేట్స్) అనే ఐదు విభాగాల్లో పోటీలు జరుగుతాయని , వారం రోజులు ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రదర్శనలు జరుగుతాయన్నారు. నందినాటకోత్సవాల తుది ప్రదర్శనల ప్రారంభోత్సవ కార్యక్రమం డిసెంబరు 23వ తేదీ జరుగుతుందని, 29వ తేదీ బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. ప్రదర్శనలకు సంబంధించి వివిధ విభాగాల్లో, కేటగిరిలో 74 అవార్డులను ప్రదానం చేయటం జరుగుతుందన్నారు. వీటితో పాటు ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం, వైఎస్సార్ రంగస్థల పురస్కారం అందించటం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డితో కలసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. ప్రదర్శనలకు వచ్చే కళాకారులకు రవాణా, వసతి, భోజన, స్టేజీ పై ప్రదర్శనకు అవసరమైన వసతులు తదితర సౌకర్యాలు కల్పించటానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ముఖ్యంగా కమిటీలలో నాటకరంగానికి చెందిన ప్రముఖులు, ఎఫ్ డీ సీ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో ఆహ్వాన కమిటీ, స్టేజి కమిట, ఫుడ్ కమిటీ, ప్రెస్ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పోలీస్, మున్సిపల్, మెడికల్ , ఐ అండ్ పీఆర్ తదితర శాఖల నుంచి జిల్లా కలెక్టర్ పూర్తి సహకారాన్ని అందిస్తున్నారన్నారు. ప్రదర్శనలు ఉచితం, అందరూ ఆహ్వానితులే అన్నారు. కళల ఆధారణకు గుంటూరు నగరం పుట్టినిల్లు అని, ముఖ్యంగా నాటకరంగానికి పేరుప్రఖ్యాతలు ఉండటంతో నాటకరంగం స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశ్యంతోనే గుంటూరులో నం దినాటకోత్సవ తుది ప్రదర్శన పోటీలు నిర్వహి స్తున్నామన్నారు. సత్య హరిశ్చంద్ర నాటక రచయిత, స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, రంగస్థల, సినిమా నటులైన బలిజేపల్లి లక్ష్మీకాంతం జన్మదినం డిసెంబరు 23వ తేదీ సందర్భంగా నాటక సమాజల నుంచి వచ్చిన విన్నపం మేరకు ప్రదర్శనలు నిర్వహించే ప్రదాన ప్రాంగణానికి బలిజేపల్లి లక్ష్మీకాంతం కళా ప్రాంగణంగా నామక రణం చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంను పారదర్శకంగా నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్ర చలన చిత్ర టి. వి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ అధ్యక్షతన నాటకరంగ సమాజాలతో సమావేశాలు నిర్వహించి చర్చించటం జరిగిందని ఎఫ్ డీ సీ తీసుకుంటున్న చర్యలపై వారు సంతృప్తి వ్యక్తం చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీడియా వారు కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. విలేకరుల సమావేశంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ జాన్సన్, ఎఫ్ డీ సీ జనరల్ మేనేజరు శేషసాయి, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు అబ్దుల్ రఫీక్, పాల్గొన్నారు.



## రైతులకు తక్షణ నష్టపరిహారం అందజేయాలి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత పంట నష్టం అంచనా వేయడం కొరకు వచ్చినటువంటి కేంద్రం ప్రభుత్వం నుంచి వివిధ శాఖలతో కూడిన ఇంటర్ సెంట్రల్ మినిస్ట్రియల్ టీంకు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో నియోజవర్గ ఇంచార్జ్ లతో కలిసి టీంకు కృష్ణాజిల్లాలో జరిగినటువంటి పంట నష్టం గురించి వివరంగా తెలియజేస్తూ రైతులకు తక్షణ నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పెనమలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బోడె ప్రసాద్, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా, పెడన నియోజవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్, నందిగామ నియోజకవర్గం ఇంచార్జ్ తంగిరాల సౌమ్య, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కృష్ణా జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, కంకిపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ రవీంద్ర ప్రసాద్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు వేముల శివాజీ, జిల్లా తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, తదితర తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు.

## బాధిత రైతులను ఆదుకోవాలని ధర్నా



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మిచౌంగ్ తుఫాను బాధిత రైతులని ఆదుకోవాలని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి పిలుపు మేరకు బుధవారం కృష్ణ జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జీవి నగరాయులు బుర్ర రాధ ఆధ్వర్యంలో నిర్వహించిన దర్నాలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మట్ట ప్రసాద్, రాష్ట్ర నాయకులు పంతం వెంకట గజేంద్ర రావు, తుమ్మల అంజిబాబు పాల్గొని మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా చిన్న, సన్న కారు, కౌలు రైతుల జీవితాలలో అంధకారం అలముకునీ దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలన్నారు. తడిసిన ధాన్యం కొనాలని రైతుకు ఎకరాక 30 వేల నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు వారిని అరెస్టు చేసి విడుదల చేశారు అని అన్నారు. ఈ ధర్నా కార్యమ్రంలో భోగాది చంద్రశేఖర్, నల్లగోపుల అమ్మాజీ, పర్మిశెట్టి ప్రభాకర్, వేములపల్లి రమణ, వల్లూరు పల్లి మురళీకృష్ణ, తదితరులు పెద్ద సంఖ్యలో అరెస్టు చేసివిడుదల చేశారు.

## చట్టరీత్యా స్కానింగ్ కేంద్రాల ను తప్పనిసరిగా నమోదు చేయాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జిల్లాలో లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టం ను పటిష్టం గా అమలు చేయుట జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జి గీతాబాయి అన్నారు. బుధవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జి గీతాబాయి అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో డా.గీతాబాయి మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ కేంద్రాల కొత్త రిజిస్ట్రేషన్ ల కోసం రెండు దరఖాస్తులు రెన్యువల్ కోసం 2 రెండు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించి కమిటీ ఆమోదం కోసం సమర్పించినట్లు కమిటీ ఆమోదించిందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు మా నోటీసుకు రాలేదని స్కానింగ్ కేంద్రాలను తరచు ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు, డక్కాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు ద్వారా నియమిత కాలంలో ఆన్లైన్లో ద్వారా నివేదికలు సమర్పించేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఐఓ డాక్టర్ సీతా కుమారి, పీడియాట్రిషన్ డాక్టర్ హారిక, ఎన్జీవో సభ్యులు సుశీల, ఎం ధర్మతేజ, లీగల్ కన్సల్టెంట్ పీ మస్తానమ్మ పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో పోలిని సాగనంపిన భక్తులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు బుదవారం పోలిని సాగనంపారు కార్తీక మాసంలో స్త్రీలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోములలో పోలి స్వర్గం నోము ఒకటి అని చెప్పవచ్చు. పురాతన కాలం నుంచి తన ఉనికిని కాపాడుకుంటూ వస్తున్న ఈ నోము ఈ నాటి స్త్రీలను కూడా ఎంతగానో ప్రభావితం చేస్తుంది. కార్తీక మాసంలో 30 రోజుల పాటు ఉదయం, సాయంత్రం పూజలు చేసిన స్త్రీల భక్తులు ఆఖరి రోజున పోలినిఇ స్వర్గానికి సాగనంపడం ఆనవాహితిగా వస్తుంది. అందులో భాగంగా బుధవారం ఉదయం కృష్ణానదిలో పోలిని సాగనంపేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, పోలి కధను చిన్నారులకు వివరించారు. ఓ మారుమూల గ్రామానికి చెందిన రజక స్త్రీకి ఐదుగురు కోడళ్ళు ఉండేవారని, వారిలో చిన్న కోడలే పోలమ్మ అని, చిన్నతనం నుండి పోలమ్మకు దైవభక్తి ఎక్కువ కావడంతో పూల కోయడం, పూజలు చేయడంతోనే ఆమె కాలం గడిపేది. పెళ్ళి జరిగే వరకు దైవంతో ఆమె ఏర్పరచుకున్న అనుబంధానికి ఎటువంటి ఆటంకం లేదు. పెళ్ళి అయిన తరువాత ఆమె ఆనందానికి గండి పడటంతో పూలు కోయడానికి, పూజలు చేయడానికి గుడికి వెళ్ళడానికి కూడా వీలు లేకపోయింది. దానికి కారణం కూడా ఆమె అత్తే కారణం కావడం విశేషం. సాధారణంగా ఇంటి కోడలికి దైవ భక్తి ఎక్కువగా ఉంటే ఎవరైనా మెచ్చుకుంటారు కానీ పోలి విషయంలో అది తారుమారు అయ్యిందని, పోలి అత్తకు తాను మహా భక్తురాలు అన్న గర్వం ఎక్కువ. కొంత మంది అమ్మలక్కలు కూడా ఆమె వెనుకే ఉంటూ భజన చేయడం వల్ల మరింత అహంకారం పెరిగింది. పోలి కారణంగా తన పేరు కాస్తా పోతుందని భావించి పోలిని మాత్రం ఇంటి పట్టున ఉంచి మిగతా కోడళ్ళను తీసుకుని గుడికి వెళ్ళి వచ్చేది. ఈ నేపధ్యంలో ఒక కార్తీక అమావాస్య రోజున పోలికి ఇంటి పనులు పురమాయించి, ఆమెకు పూజా సామాగ్రి అందుబాటులో లేకుండా చూసి మిగతా కోడళ్ళతో అత్త నది స్నానానికి వెళ్ళడంతో పోలి ఏ మాత్రం భాద పడకుండా బావి దగ్గరే స్నానం చేసి పత్తి చెట్టు నుంచి పత్తిని తీసి ఒత్తిని చేసి చల్లకవ్వానికి ఉన్న వెన్నని తీసి దానిలో దీపాన్ని వెలిగించి దైవానికి నమస్కరించింది. పోలి భక్తికి మెచ్చిన దైవం ఆమె కోసం పుష్పక విమానం పంపింది. ఊరుజనం చూస్తుండగానే పోలి ఆ విమానం ఎక్కడంతో విమానం కొంచెం పైకి వెళ్ళగానే అక్కడికి వచ్చిన అత్త తాను కాకుండా తన కోడలు స్వర్గానికి వెళ్ళడానికి వీలు లేదు అంటూ పోలిని కిందకి లాగడానికి ఆమె కాలు పట్టుకుంది. వెంటనే మిగతా కోడళ్ళు ఒకరి తరువాత ఒకరుగా ఒకరి కాళ్ళు ఒకరు పట్టుకుని విమానం నుండి కిందకు వేలాడసాగారు. అది చూసిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ విమానం నుండి కిందకి పడదోసారు. పోలిని మాత్రమే బొందితో స్వర్గానికి వెళ్ళిపోవడంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఆశ్వీజ అమావాస్య మొదలు, కార్తీక అమావాస్య వరకు ప్రతినిధ్యం బ్రహ్మముహుర్తంలో నిద్రలేచి నది స్నానాలు చేసి దీపం వెలిగించి, పోలి కథ చెప్పుకుని తలపై అక్షింతలు వేసుకోవడం ఆనవాహితిగా వస్తుంది. ఈ కథను ఆధారంగా చేసుకుని నేటికి కూడా పోలిని సాగనంపడం జరుగుతుంది.



## 17న జరగనున్న మాలజన సమాలోచన కలయిక

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 17 న నున్న చినకంచి మామిటి తోటలో ఏర్పాటు చేయనున్న మాలజన బంధువుల సమాలోచన కలయికను విజయవంతం చేయాలని కోరుతూ ఎబిఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పంతగాని రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డ ప్రస్‌క్లబ్‌లో కరపత్రాలను ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్‌సి వర్గీకరణ అనుకూల వాదులు రాజకీయ పార్టీలపై పోరాటాలు చేసిన, ఉద్యమకారులను సానుభూతి పరులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఎస్.సి లను రాజ్యాధికారానికి దూరం చేసే క్రమంలో తీసుకువచ్చిన వర్గీకరణను వ్యతిరేకించే పలు రాజకీయ పార్టీల నేతలు సంఘాల నేతలను సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. 17 వ తేది ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే కార్యక్రమంలో ఉద్యమ కారుల త్యాగాలను స్మరిస్తూ సత్కరించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన సమతాచైతన్య. వేదిక కన్వినర్ దాసి సీతారామరాజు, చింతపల్లి మనోహర్, బేతపూడిజోజి, పి కిరణ్‌లు పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ కేసరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి కేసరపల్లి టౌన్ ఫీడర్.. ఈ రోజు ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కేసరపల్లి మొత్తం ఏరియా, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్ధవరం, బూతుమిల్లిపాడు, జక్కులనెక్కలం జగనన్న కాలనీ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

## మార్గశిర మాసంలో లక్ష్మీదేవి పూజ చేయాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మార్గశిర మాసంలో గురువారం రోజున లక్ష్మీదేవికి పూజలు చేస్తే సిరిసంపదలతో వెలుగొందుతారని నానుడి. పూర్వం కలింగ దేశంలో ఒక బ్రాహ్మణుడుకు సుశీల అనే కూతురు కలగడంతో చిన్నతనం లోనే తల్లి చనిపోవడంతో సవతి తల్లి సుశీలకు పిల్లలను ఎత్తుకోమని చెబుతూ కొంచెం బెల్లం మాత్రమే ఇస్తూ ఉండేది. సవితి తల్లి పిల్లలను ఆడిస్తూ, ఇంటి వద్ద సవతి తల్లి మార్గశిరన లక్ష్మీపూజ చేయడం చూసి మట్టితో మహాలక్ష్మీని చేసి జిల్లేడు పూలతోను ఆకులతోనూ పూజలు చేసి ఆడుకోమని ఇచ్చిన బెల్లాన్ని నైవేధ్యంగా పెడుతూ సుశీల చేస్తూ ఉండేది. సుశీలకు వివాహం అయినంతరం అత్తారింటికి వెలుతూ తాను తయారుచేసుకున్న లక్ష్మీదేవి మట్టి బొమ్మను తీసుకువెళ్ళడం జరిగింది. ఈమె వెళ్ళిన వెంటనే కన్నతల్లిదండ్రులు నిరుపేదలు అవ్వడం. ఈమె అష్టఐశ్వర్యాలు అభ్యవిస్తూ ఉండేది. పుట్టింటి వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో తమ్ముడికి ఎన్నో రకాలుగా సాయం అందించినప్పటికి సాయం ఇంటి వరకు చేరకుండానే పోతూ ఉండటం, పుట్టింటి వారు పేదరికాన్ని అనుభవించడం జరిగింది. తల్లిని చూసి సుశీల వారి దరిద్రం తెలుకుని చింతించి మార్గశిరన లక్ష్మీవారం నోము నోచిన ఐశ్వర్యం వచ్చెనని తెల్పడంతో తల్లి ఆ రోజు నోము నోచుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి జరగకపోవడంతో మహాలక్ష్మీకి తల్లితో పుర్ణాలు, కుడుములతో నైవేధ్యం పెట్టించగా మహాలక్ష్మీ దూరంగా వెల్లిపోవడంతో సుశీల అమ్మ అలా వెళ్ళిపోతున్నావ్ ఏమిటి అని అడగగా నీ చిన్న తనంలో నువ్వు బొమ్మలతో ఆడుకుంటుంటే మీ అమ్మ చీపిరితో కొట్టెదని, అందుకే వెళ్ళిపోతున్న అని చెప్పడంతో, అప్పుడు తన తల్లి చేసిన దానికి క్షమించమని సుశీల ప్రార్ధించగా మళ్ళి నీ తల్లితో వ్రతం చేయించమని మహాలక్ష్మీ అదృశ్యం కావడం, ఆనాటి నుండి నేటి వరకు మహాలక్ష్మీ వ్రతాన్ని మార్గశిర మాసంలో జరుపుకోవడం ఆనవాహితిగా వస్తుంది.

## పుట్టగుంట లెదర్ ఇండస్ట్రీలో వన సమారాధన



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం ముగింపు పురస్కరించుకొని బుదవారం బాపులపాడు మండలం బొమ్ములూరు లోని పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 1947 ఫ్యాక్టరీ వద్ద కార్తీక వన సమారాధన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా ఫ్యాక్టరీ వద్ద ఉన్న ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఫ్యాక్టరీలోని కార్మికులకు వారి కుటుంబాలు 1200 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు నందిగ%శీ% స్వామి, తాడి రంగారావు, వేగిరెడ్డి నాని, అట్లూరి శ్రీనివాసరావు, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, గోగినేని శ్రీధర్, వేజెండ్ల ప్రతాప్, లింగం స్వామి వెంకట్, భూమా సంపత్, సిహెచ్ కెవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.